కేసుల పరిష్కారానికి సహకరించాలి

- న్యాయవాదులకు హైకోర్టు జడ్జి పీ శ్రీసుధ సూచన

జువైనల్ కోర్టును ప్రారంభిస్తున్న హైకోర్టు జడ్జి జస్టిస్ శ్రీసుధ, హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఈవీ వేణుగోపాల్

కోర్టుచౌరస్తా, జనవరి 28: కోర్టుల్లో పెండింగ్ కేసుల సత్వర పరిష్కారానికి న్యాయవాదులు సహకరించాలని హైకోర్టు న్యాయమూర్తి, జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి జస్టిస్ పీ శ్రీ సుధ సూచించారు. కరీంనగర్ జిల్లా కోర్టు భవన సముదాయంలో ఏర్పాటు చేసిన ఐదో అదనపు జువైనల్ కోర్టును ఆదివారం ఆమె హైకోర్టు న్యాయ మూర్తి జస్టిస్ ఈవీ వేణుగోపాల్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా న్యాయ మూర్తి జస్టిస్ పీ శ్రీ సుధ మాట్లాడుతూ, భవిష్యత్‌లో బాల నేరస్తుల కేసులు లేని జిల్లాగా కరీంనగర్ ఏర్పడాలని ఆకాంక్షించారు. ఇందుకోసం న్యాయవాదులు పూర్తి సహకారం అందించాలని కోరారు. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఈవీ వేణుగోపాల్ మాట్లాడుతూ, కేసుల్లో కక్షిదారులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలన్నారు. అనంతరం జిల్లా అదనపు న్యాయమూర్తులు, బార్ అసోసియేషన్ ప్రతినిధులు హైకోర్టు న్యాయమూర్తులను పుష్పగుచ్ఛాలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి బీ ప్రతిమ, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రఘునందన్ రావు, జిల్లా అదనపు న్యాయ మూర్తులు, మెజిస్ట్రేట్‌లు, బార్ అసోసియేషన్ సభ్యులు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

లఘు చిత్రాలకు పురిటి గడ్డ కరీంనగర్

మైలారం మల్లికార్జున స్వామి ఆలయంలో పూజలు చేస్తున్న మాజీ ఎంపీ వినోద్‌కుమార్ దంపతులు, మాజీ ఎమ్మెల్యే రసమయి

తిమ్మాపూర్, జనవరి 28: లఘుచిత్రాలకు పురిటి గడ్డగా కరీంనగర్ జిల్లా మారిందని మాజీ ఎంపీ బోయిన పల్లి వినోద్ కుమార్ పేర్కొన్నారు. ఎల్ ఎండీ కాలనీలో తెలంగాణ షార్ట్ ఫిలిం మేకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు ఓరుగంటి ఆనంద్, అసోసియేషన్ ప్రతినిధులు ఐలు రమేశ్, సుధాకర్, బీఆర్ఎస్ నాయకుడు ఉల్లెంగుల ఏకానందం, తదితరులు పాల్గొన్నారు.

మల్లికార్జున స్వామి ఆలయంలో పూజలు

గన్నేరువరం, జనవరి 28: మైలారం గ్రామంలో జరుగుతున్న మల్లికార్జున స్వామి జాతర ఉత్సవాలకు ఆదివారం మాజీ ఎంపీ వినోద్‌కుమార్–డాక్టర్ మాధవి దంపతులు హాజరయ్యారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించి, స్వామి వారి చిత్రపటం, తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, బీఆర్ఎస్ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ముగిసిన కరాటే పోటీలు

కొత్తపల్లి, జనవరి 28: నగరంలోని పద్మావతి కల్యాణ మండపంలో ఆదివారం రాష్ట్రస్థాయి ఆల్‌స్టైల్ కుంగ్‌ఫూ, కరాటే చాంపియన్‌షిప్–2024 ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్, ఏసీపీ ప్రతాప్ హాజరై విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో పోటీల నిర్వాహకుడు రాజేందర్, కరాటే ఇన్‌స్ట్రక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

ఖాదీ వస్త్రాల కొనుగోళ్లపై తగ్గింపు

హౌసింగ్‌బోర్డుకాలనీ, జనవరి 28: కరీంనగర్‌లోని కమాన్ నుంచి రూరల్ పోలీస్ స్టేషన్ రోడ్డులో గల మెట్‌పల్లి ఖాదీ భవన్‌లో ఈ నెల 31వ తేదీ వరకు ఖాదీ వస్త్రాల కొనుగోళ్లపై 40% ప్రత్యేక తగ్గింపు ఇస్తున్నట్లు సంస్థ చైర్మన్ కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, ఖాదీ భవన్ మేనేజర్ భిక్షపతి ఆదివారం సంయుక్త ప్రకటనలో తెలిపారు. ప్రతి ఒక్కరూ ఖాదీ వస్త్రాలు ధరించి, నేత కార్మికులకు ఉపాధి కల్పించాలని కోరారు.

జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక

జే స్నేహ

కొత్తపల్లి, జనవరి 28: బీహార్‌లో జరిగే జాతీయ స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఉమ్మడి కరీంనగర్ జిల్లా బెజ్జంకి గ్రామానికి చెందిన జే స్నేహా ఎంపికైనట్లు హ్యాండ్‌బాల్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు వీర్ల వెంకటేశ్వర్‌రావు, బసరవేణి లక్ష్మణ్ తెలిపారు. స్నేహను పలు క్రీడా సంఘాల బాధ్యులు, క్రీడాశాఖ అధికారులు అభినందించారు.

గురువుకు ఆర్థిక సాయం

వీణవంక, జనవరి 28: మండల కేంద్రానికి చెందిన సీనియర్ పాత్రికేయుడు పత్తి కొండల్‌రెడ్డి ఇటీవల పక్షవాతానికి గురికాగా, ఆయన వద్ద విద్యనభ్యసించిన వీణవంక శ్రీసరస్వతీ శిశుమందిర్ 2006–07 ఎస్సెస్సీ బ్యాచ్ విద్యార్థులు ఆర్థిక సాయం అందజేసి మానవత్వాన్ని చాటారు. ఆదివారం వైద్య ఖర్చుల కోసం రూ.30 వేలు అందించారు. మెరుగైన వైద్యం అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఇక్కడ పూర్వ విద్యార్థులు నీల శ్రీనివాస్, పోతరవేన రాజ్ కుమార్, మ్యాకల అశోక్, కూన శ్రీనివాస్, పంజాల శ్రీనివాస్ తదితరులున్నారు.

రిసెర్చ్ స్కాలర్‌కు సత్కారం

హౌసింగ్‌బోర్డుకాలనీ, జనవరి 28: ఆవిష్కరణలకు నిలయంగా ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వ విద్యాలయం పని చేస్తున్నదని సెంటర్ ఇన్‌చార్జి బీకే మీనాక్షి, మహిళా డిగ్రీ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ భూపతి రజినీ తెలిపారు. నగరంలోని బ్రహ్మకుమారి సెంటర్‌లో ఆదివారం రిసెర్చ్ స్కాలర్ డాక్టర్ అట్ల శ్రీనివాస్ రెడ్డికి అభినందన సభ నిర్వహించగా, వారు ముఖ్యఅతిథులుగా హాజరై మాట్లాడారు. దేశం ఎదుర్కొనున్న సవాళ్లను అధిగమించడానికి పరిశోధన, ఆవిష్కరణ వ్యవస్థలను బలోపేతం చేసేందుకు కృషి చేయాలని రిసెర్చ్ స్కాలర్ అట్ల శ్రీనివాస్ రెడ్డికి సూచించారు.

కరపత్రం ఆవిష్కరణ

కమాన్‌చౌరస్తా, జనవరి 28: జిల్లా కేంద్రంలోని పంచముఖ హనుమాన్ ఆలయంలో పరబ్రహ్మానందగిరి స్వామి, కుల సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు జీఎస్ ఆనంద్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 12 నుంచి నిర్వహించే పంచముఖ హనుమాన్ ఆలయ ఏకాదశ (11) వార్షిక బ్రహ్మోత్సవాలకు సంబంధించిన కరపత్రాన్ని ఆదివారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ బాధ్యులు శ్రీనివాస్, తోట రాజేందర్, పిట్ల స్వామి, దేవిశెట్టి హన్మాండ్లు, గంప జగన్, విద్యాసాగర్, బెల్లం నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. 9640468899 / 9640258899.
NT-319424-All

తెలుగులో ఉచిత ఖుర్ఆన్ కొరకు
ఫోన్ చేయండి
1800 572 3000
సమస్యలన్నిటికీ పరిష్కారం దైవసందేశం ద్వారానే సాధ్యం

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన నమస్తే తెలంగాణ
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైనుకు 50/- మాత్రమే
3+1 ఫ్రీ ఆఫర్
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

బల్దియా పాలకవర్గం @ నాలుగేళ్లు

- అభివృద్ధి పథంలో నగరం
- వచ్చే ఏడాదిలో మరింత అభివృద్ధి చేస్తాం: మేయర్
- నేడు బల్దియా సర్వసభ్య సమావేశం

కరీంనగర్ బల్దియా కార్యాలయం

కార్పొరేషన్, జనవరి 28: కరీంనగర్ బల్దియా పాలకవర్గం బాధ్యతలు చేపట్టి సోమవారంతో నాలుగేళ్లు పూర్తవుతున్నది. పాలకవర్గం నాలుగేళ్లలో నగరంలో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేపట్టింది. స్మార్ట్ సిటీ, సీఎం అస్యూరెన్స్, పట్టణ ప్రగతి, ఆర్థిక సంఘం నిధులతో అన్ని డివిజన్లలో అభివృద్ధి పనుల జోరుగా సాగాయి. ముఖ్యంగా మూడేళ్లుగా నగరంలో రోజూ మంచినీటి సరఫరాను విజయవంతంగా చేపడుతున్నారు. ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పనతో పాటు ఆరోగ్యం, పరిశుభ్రత కోసం ప్రత్యేకంగా చర్యలు చేపట్టారు. వీటితో పాటు నగరంలోని ప్రధాన చౌరస్తాలను సుందరంగా తీర్చిదిద్దారు. మార్కెట్ల నిర్మాణం, రోడ్ల విస్తరణ వంటి పనులు చేపట్టి ఆయా డివిజన్లలో ప్రజల సమస్యలను పరిష్కరించారు. ముఖ్యంగా హౌసింగ్‌బోర్డు కాలనీని మోడ్రన్ కాలనీగా తీర్చిదిద్దారు. అతి త్వరలోనే ఈ కాలనీలో 24 గంటల మంచినీటి సరఫరా చేసేందుకు అధికారులు చర్యలు చేపడుతున్నారు.

నేడు సర్వసభ్య సమావేశం

కరీంనగర్ బల్దియా సమావేశ మందిరంలో సోమవారం ఉదయం 11 గంటలకు మేయర్ యాదగిరి సునీల్‌రావు అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నారు. 22 ఎజెండా అంశాలతో కూడిన కాపీలను ఇప్పటికే పాలకవర్గ సభ్యులకు పంపిణీ చేశారు. ఈ సమావేశంలో పాలకవర్గ సభ్యులు ప్రజా సమస్యలను లెవనెత్తే అవకాశం ఉంది.

నగరాన్ని మరింత అభివృద్ధి చేస్తాం

ఈ నాలుగేళ్ల పాలనలో నగరాన్ని అద్భుతంగా తీర్చిదిద్దాం. రాష్ట్ర ప్రభుత్వం నుంచి నిధులు మంజూరుకు కేసీఆర్ ప్రభుత్వం పూర్తి స్థాయిలో సహకారం అందించడంతో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులను చేపట్టి పూర్తి చేశాం. ఈ ప్రభుత్వం కూడా శివారు డివిజన్లలో మిగిలిన సమస్యలను పరిష్కరించేందుకు బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని కోరుతున్నాం. వచ్చే ఏడాదిలో నగరాన్ని మరింత అభివృద్ధి చేస్తాం.

- సునీల్‌రావు, మేయర్

సహకార సంఘాల అభివృద్ధికి కృషి

- రైతులందరూ సొసైటీల్లో చేరాలి
- రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్

రేకొండలో మాట్లాడుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్

చిగురుమామిడి, జనవరి 28: సహకార సంఘాల అభివృద్ధికి సర్కారు కృషి చేస్తున్నదని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ప్రతిరైతూ సొసైటీలో సభ్యుడిగా చేరి ఆర్థికాభివృద్ధి సాధించాలని సూచించారు. ఆదివారం మండలంలోని రేకొండలో 'ది రేకొండ హాలిక్ అండ్ శ్రమజీవి' సొసైటీ 51వ వార్షికోత్సవానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మాజీ ఎమ్మెల్యే, సొసైటీ వ్యవస్థాపక చైర్మన్ చాడ వెంకట్‌రెడ్డితో కలిసి రూ. 4.60 లక్షలతో నిర్మించిన గోదాంను ప్రారంభించారు. అనంతరం సమావేశంలో మంత్రి పొన్నం మాట్లాడారు. కాంగ్రెస్ పాలనలోనే సహకార సంఘాలు బలోపేతమయ్యాయని చెప్పారు. డాక్టర్ ఎమ్మెస్ స్వామినాథన్ తెచ్చిన హరితవిప్లవంతో దేశం ఆహారవృద్ధిలో పురోగతి సాధించిందన్నారు. తాను 2005లో కరీంనగర్ సొసైటీలో చేరి, డీసీఎంఎస్, ఎస్ ఎంసీ, మార్క్‌ఫెడ్ చైర్మన్‌గా పనిచేశానని గుర్తుచేసుకున్నారు. నాడు రైతులకు నాణ్యమైన విత్తనాలు పంపిణీకి చర్యలు చేపట్టానని చెప్పారు. గ్రామీణులందరూ ఐక్యంగా ఉంటూ గ్రామాల అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కొద్దిమంది రైతులతో సహకార సంఘాన్ని స్థాపించి, అనతికాలంలోనే అభివృద్ధి చేశానని చాడ వెంకట్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ సంఘాన్ని మరింత బలోపేతం చేయాలని పాలకవర్గానికి సూచించారు. అనంతరం ఆయన తాను రచించిన 'రేకొండ సామాజిక చైతన్యం, గ్రామీణ స్థితిగతులు' పుస్తకాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్‌కు, ఆర్డీవో మహేశ్వర్‌కు అందజేశారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

చిగురుమామిడి మండలం సీతారాంపూర్, గునుకుల పల్లె, గాగిరెడ్డి పల్లె గ్రామ పంచాయతీ భవనాలను మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. అలాగే, మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ఆర్డీవో మహేశ్వర్, జిల్లా ఇన్‌చార్జి పంచాయతీ అధికారి పవన్ కుమార్, ఎంపీపీ కొత్త వినీత, జడ్పీటీసీ గీకురు రవీందర్, డీసీవో రామానుజం, పంచాయతీరాజ్ డీఈఈలు రవిప్రసాద్, వెంకటేశం, అడిషనల్ డీఎంహెచ్‌వో డాక్టర్ జువేరియా, తహసీల్దార్ నరేందర్, ఎంపీడీవో నర్సయ్య, మండల వైద్యాధికారి విప్లవ శ్రీ, మండల పరిషత్ కార్యాలయ సూపరింటెండెంట్ ఖాజామొహినుద్దీన్, రేకొండ సొసైటీ చైర్మన్ మండల కొమురయ్య, సర్పంచులు పిట్టల రజిత, గోలి బాపు రెడ్డి, ముప్పిడి నర్సింహారెడ్డి, గుంటి మాధవి, గునుకుల అమూల్య, అందె స్వరూప, సన్నీల్ల వెంకటేశం, బోయిని శ్రీనివాస్, ఎంపీటీసీలు కోమటిరెడ్డి చంద్రకళ, కొత్తూరు సంధ్య, అందె స్వప్న, ఆలేటి రవీందర్ రెడ్డి, నాయకులు కందిరి తిరుపతిరెడ్డి, చిట్టిమల్ల రవీందర్, దాసరి ప్రవీణ్ కుమార్, అధికారులు పాల్గొన్నారు.

కవ్వంపల్లి మాట తీరు మార్చుకోవాలి

- హామీలను అమలు చేయకుంటే ప్రజలే గుణపాఠం చెబుతారు
- మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

గన్నేరువరం, జనవరి 28: ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ తన మాట తీరు మార్చుకోవాలని, లేకపోతే ప్రజలే గుణపాఠం చెబుతారని మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ హితవు పలికారు. మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎమ్మెల్యే కవ్వంపల్లి శనివారం మండలంలో పర్యటిస్తూ బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులను ప్రారంభిస్తూ గత ప్రభుత్వం అభివృద్ధిని గాలికి వదిలేసిందని అనడం విడ్డూరంగా ఉందన్నారు. మండలానికి కాళేశ్వరం జలాలు తెచ్చి సస్యశ్యామలం చేసిన ఘనత బీఆర్ఎస్‌కే దక్కుతుందన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తల గురించి ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం, బెదిరింపులకు గురి చేయడం సరికాదన్నారు. మూడుసార్లు ఓడిపోతే మొసలి కన్నీరు చూసి ప్రజలు అవకాశం ఇచ్చారని, దాన్ని అందిపుచ్చుకొని అభివృద్ధి చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వంద రోజుల తర్వాత హామీలను అమలు చేయకుంటే ప్రజలే తగిన గుణపాఠం చెబుతారన్నారు. పార్లమెంట్ ఎన్నికల కోసమే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించి, రెండు హామీలను నెరవేర్చినట్లు గొప్పలు చెప్పుకుంటున్నారని ఎద్దేవా చేశారు. కమిషన్ల కోసం మండల కేంద్రానికి డబుల్ రోడ్డు నిర్మాణ పనులను ఆపారని పేర్కొన్నారు. సమావేశంలో రాజన్న సిరిసిల్ల జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, జడ్పీటీసీ మాడుగుల రవీందర్ రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంప వెంకన్న, మండల నాయకులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా పని చేయాలి

- మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే రవిశంకర్

గంగాధర, జనవరి 28: పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా పని చేయాలని మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మధురానగర్‌లో ఆదివారం చొప్పదండి నియోజకవర్గ స్థాయి ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ, పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపు కోసం తీసుకోవాల్సిన చర్యల గురించి నాయకులతో చర్చించారు. ఫిబ్రవరి 3న చొప్పదండి నియోజకవర్గంలో నిర్వహించే పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ ఎంపీ వినోద్‌కుమార్ హాజరవుతారని తెలిపారు. వినోద్‌కుమార్ గెలుపు కోసం కార్యకర్తలంతా ఐక్యంగా పని చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్లు లోకిని ఎల్లయ్య, నరేందర్‌రెడ్డి, తిరుపతి, జడ్పీటీసీ కొండపల్కల రాంమోహన్‌రావు, సింగిల్ విండో చైర్మన్ మెన్నేని రాజనర్సింగరావు, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు మేచినేని నవీన్‌రావు, జనగం శ్రీనివాస్, కత్తెరపాక కొండయ్య, సర్పంచులు వేముల లావణ్య–అంజి, కంకణాల విజేందర్‌రెడ్డి, నాయకులు మిట్టపెల్లి సుదర్శన్, పునుగోటి కృష్ణారావు, కలిగేటి లక్ష్మణ్, అట్ల శేఖర్‌రెడ్డి, ఉప్పుల గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

కరీంనగర్ రూరల్: ఆత్మీయ సమ్మేళనంలో గంజ్ హైస్కూల్ 1983–84 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు

మానకొండూర్/ కరీంనగర్ రూరల్/ వీణవంక, జనవరి 28: మానకొండూర్ మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో 1988–89 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు ఆదివారం స్థానిక ఓ ఫంక్షన్‌హాల్‌లో ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. దాదాపు 35 ఏళ్ల తర్వాత ఒకచోట కలుసుకున్న విద్యార్థులు పరస్పరం యోగక్షేమాలు తెలుసుకున్నారు. కరీంనగర్‌లోని గంజ్ హైస్కూల్‌లో 1983–84 బ్యాచ్ పదో తరగతి విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం బొమ్మకల్‌లో ఎంపీటీసీ వెంగళదాసు శ్రీనివాస్ నివాసంలో ఘనంగా నిర్వహించారు. వివిధ దేశాలు, ప్రాంతాల్లో స్థిరపడిన మిత్రులంతా ఒక చోట కలిసి తమ చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. అలాగే, నగునూర్ జడ్పీ ఉన్నత పాఠశాలలో 1998–99 పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. వీణవంక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1998–99 పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరుపుకొన్నారు. విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను సన్మానించి గురుభక్తి చాటారు.

నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం: ఎమ్మెల్యే సత్యం

గంగాధర, జనవరి 28: నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తున్నట్లు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. గంగాధర సింగిల్ విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కామన్ సర్వీస్ సెంటర్‌ను ఆయన ప్రారంభించారు. 12 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. నారాయణపూర్‌లో గౌడ, కురుమ, మహిళా సంఘ భవనాలు, రంగరావుపల్లిలో వైకుంఠధామం, మల్లాపూర్‌లో హైమాస్ట్ లైట్లను ప్రారంభించారు. రంగరావుపల్లిలో రెడ్డి సంఘ భవన నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ పుల్కం అనురాధ–నర్సయ్య, గంగాధర సింగిల్ విండో చైర్మన్ దూలం బాలాగౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ లోకిని ఎల్లయ్య, సింగిల్ విండో వైస్ చైర్మన్ వేముల భాస్కర్, డైరెక్టర్లు బెజ్జంకి కళ్యాణ్, ఆకుల అంజయ్య, జమున, ఆముదాల రమణారెడ్డి, సర్పంచులు ముక్కెర మల్లేశం, శ్రీమల్ల మేఘరాజు, ఎంపీటీసీ అట్ల రాజిరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

దేశాయిపేటలో సంఘ భవనాలు ప్రారంభం

చొప్పదండి, జనవరి 28: దేశాయిపేట గ్రామంలో నిర్మించిన మహిళా, గొల్ల కుర్మ, గౌడ, అంబేద్కర్ సంఘ భవనాలతో పాటు వైకుంఠధామాన్ని ఆదివారం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పంచాయతీ పాలకవర్గ సభ్యులతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుంట రవి, ఎంపీటీసీ కూకట్ల తిరుపతి, కాంగ్రెస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, కౌన్సిలర్ కొట్టె అశోక్, నాయకులు పాల్గొన్నారు.

'మాజీ ఎమ్మెల్యేపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకోం'

చిగురుమామిడి, జనవరి 28: హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీశ్‌కుమార్‌పై చిగురుమామిడి జడ్పీటీసీ గీకురు రవీందర్ అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకోమని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మామిడి అంజయ్య హెచ్చరించారు. మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఆదివారం ఆయన పార్టీ నాయకులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. జడ్పీటీసీ చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలన్నారు. నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేసిన మాజీ ఎమ్మెల్యే సతీశ్‌కుమార్‌ను విమర్శించే స్థాయి జడ్పీటీసీకి లేదన్నారు. సమావేశంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మంకు శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షుడు పెసరు రాజేశం, సింగిల్ విండో వైస్ చైర్మన్ కరివేద మహేందర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు సాంబారి కొమురయ్య, రామోజు కృష్ణమాచారి, పెనుకుల తిరుపతి, ముక్కెర సదానందం, బెజ్జంకి రాంబాబు, బొట్ల రవీందర్, గీట్ల తిరుపతి రెడ్డి, సన్నీళ్ల మల్లేశం, కూనచ్చుల మహేందర్, ఏనుగుల రవీందర్ రెడ్డి, కిష్టారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా గోదారంగనాథుల కల్యాణం

కమన్‌చౌరస్తా, జనవరి 28: నగర శివారులోని వేదభవనంలో త్రిదండి అహోబిల రామానుజ జీయరుస్వామి ప్రత్యక్ష పర్యవేక్షణలో వికాస తరంగిణి ఆధ్వర్యంలో ఆదివారం గోదారంగనాథుల కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. తీర్థగోష్ఠి అనంతరం కల్యాణ వేదికపై డాక్టర్ కే వరప్రసాదాచార్యుల బృందం వైదిక నిర్వహణలో వేదమంత్రోచ్చరణల మధ్య గోదారంగనాథస్వామి కల్యాణం శాస్త్రోక్తంగా జరిపించారు. అనంతరం తీర్థప్రసాద వితరణ, అన్నదానం చేశారు. ఈ సందర్భంగా స్వామిజీ మాట్లాడుతూ, ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత చేకూరుతుందన్నారు. కార్యక్రమంలో వికాసతరంగిణి జిల్లా అధ్యక్షుడు గౌతమ్‌రావు, డాక్టర్ జగన్నాథ రెడ్డి, డాక్టర్ శివకుమార్, డాక్టర్ లక్ష్మీనారాయణ, అశోక్ రావు, ప్రతాపరెడ్డి, రవీందర్ రావు, జగన్నాథరావు, ఎస్ ప్రభాకర్ రావు, వికాస తరంగిణి, జెట్ బాధ్యులు, భక్తులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యేను పరామర్శించిన ఎంపీ

సైదాపూర్, జనవరి 28: వెంకటేశ్వర్లపల్లిలో చొప్పదండి మాజీ ఎమ్మెల్యే బొడిగ శోభను ఆదివారం ఎంపీ బండి సంజయ్, జడ్పీ వైస్ చైర్మన్ పేరాల గోపాలరావు వేర్వేరుగా పరామర్శించారు. బొడిగ శోభ భర్త గాలన్న మృతికి సంతాపం వ్యక్తం చేశారు.

పంచాయతీ పాలకవర్గానికి ఘన సన్మానం

వీణవంక, జనవరి 28: చల్లూరులో సర్పంచ్ పొదిల జ్యోతి–రమేశ్ ఆధ్వర్యంలో పంచాయతీ పాలకవర్గాన్ని ఘనంగా సన్మానించారు. అనంతరం పాలకవర్గ సభ్యులు సర్పంచ్‌ను సత్కరించారు. కార్యక్రమంలో జమ్మికుంట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వాల బాలకిషన్‌రావు, ఎంపీపీ ముసిపట్ల రేణుక–తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

చల్లూరులో సర్పంచ్ పొదిల జ్యోతి–రమేశ్‌ను సన్మానించిన పాలకవర్గం

కల్యాణలక్ష్మి లబ్ధిదారులకు తులం బంగారం ఇవ్వాలి

- హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి

హుజూరాబాద్‌టౌన్, జనవరి 28: తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల కింద ఇటీవల దరఖాస్తు చేసుకున్న వారికి రూ.1,00,116 నగదుతో పాటు కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు తులం బంగారం కూడా ఇవ్వాలని హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం నియోజకవర్గానికి సంబంధించిన కల్యాణలక్ష్మి, షాద